క్లుప్తంగా

రోడ్లపై పశువులను వదిలితే చర్యలు తీసుకుంటాం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై పశువులను వదిలితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రామలింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై విచ్చలవిడిగా పశువులు తిరుగుతుండడంతో వాహనదారులు, పాదా చా రులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నా యన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని యజమానులు గమనించి రోడ్లపై పశువులు కనిపిస్తే గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆలేరురూరల్ : ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడు మిరియాలు వనమరాజు, ఉపాధ్యక్షులు తుంగ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎండీ చాంద్ పాషా, సహాయ కార్యదర్శి రావుల రవీందర్ కోశాధికారి పారునది రవికుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూకంటి రవీందర్, మొరిగాడి కృష్ణ, కుమార్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల చట్ట సవరణ వృత్తి మనుగడకే ప్రమాదం


లాయర్స్ యూనియన్ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రామన్నపేట : న్యాయవాదుల చట్ట సవరణ న్యాయవాదుల వృత్తి మనుగడకే ప్రమాదమని రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్ అన్నారు. చట్ట సవరణపై లాయర్స్ యూనియన్ ముద్రించిన పుస్తకాలను మంగళవారం ఆవిష్కరించారు. 1961 న్యాయవాద చట్టాన్నిమార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకు రావడం వల్ల న్యాయవాద వృత్తి ప్రమాదంలో పడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది యాపాల క్రిష్టారెడ్డి, అశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, దినేష్, యాదయ్య, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు, బీరువాలు బహూకరణ


బీరువాలు, కుర్చీలు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

భువనగిరి : మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలకు మంగళవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో 50కుర్చీలు, 5 బీరువాలను అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం ప్రవేశ ద్వారా వద్ద వెల్‌కమ్ బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, క్లబ్ భువనగిరి అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి హనుమంతరావు, జోన్ చైర్మన్ రమేష్, రీజనల్ చైర్మన్ రవీందర్, సెక్రటరీ నాగరాజు, ప్రొగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాదవ్, మంచాల రుషికేష్, మనోహర్, వెంకటేశ్వర్లు, చందా మహేందర్ గుప్తా, నర్సయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత


పుస్తకాలు అందజేస్తున్న దివీస్ ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బాలికల గురుకులం పాఠశాలకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్షలకు సంబంధించి పుస్తకాలను మంగళవారం బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సరోజమ్మ అందజేశారు. పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూ.2.40లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధి సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మండల కమిటీని మంగళవా రం జిల్లా అధ్యక్షుడు తిరందాసు ధనుంజయ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఇరుకుల సురక్షితంగుప్త, ఉపాధ్యక్షుడిగా రాము, ప్రధాన కార్యదర్శిగా జింకల లింగస్వామి, కోశాధికారిగా తెలుకుంట్ల భాస్కర్ గుప్త , అడ్వైజర్‌గా గట్టు జగన్నాథం ఎన్నికయ్యారు.

నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

- కేంద్రాల్లో పేరుకుపోతున్న ధాన్యం కుప్పలు
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు
- అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న అన్నదాతలు


కూరెళ్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రం

ఆత్మకూరు(ఎం): ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతన్నలకు అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా వాటిలో కనీస సౌకర్యాలు లేవు. ఓ వైపు అకాల వర్షాలు దడపుట్టిస్తున్నా.. నత్తకే నడక నేర్పేలా సాగుతున్న కొనుగోళ్లతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలవ్యాప్తంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 13 , మోత్కూరు ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో రెండు, ఐకేపీ ఆధ్వర్యంలో మూడు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కేంద్రాలను ప్రారంభించి పక్షం రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు ఊపందుకోవడం లేదు. పుల్లాయిగూడెం కొనుగోలు కేంద్రంలో మాత్రమే 4వేల బస్తాలను కొనుగోలు చేశారు. మిగతా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ఆలస్యమవుతుండడంతో ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. గత వారం రోజులుగా వడగండ్ల వాన, ఈదురు గాలులు వీస్తుడడంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన వరిపైరు గింజలతో సహా నేలపాలవుతుందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. తాలు, తేమ అని కొర్రీలు పెడుతూ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పది రోజులు గడిచినా కాంటాలు కావడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఇంకా ప్రారంభం కాని పల్లెపహాడ్ కొనుగోలు కేంద్రం..

వరి కోతలు ప్రారంభమై పదిహేను రోజులు దాటినా ఇంకా మండలంలోని పల్లెపహాడ్‌లో గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంకా ప్రారంభించ లేదు. ప్రతి సారి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంకా ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి పోశారు. ఇటీవల కురిసిన వర్షానికి పలువురు రైతులకు చెందిన ధాన్యం కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

వడ్లు రాలిపోయాయి


ఇటీవల ఈదురు గాలులు, వడగండ్ల వాన రావడంతో రెండు ఎకరాల పొలం నేలకొరిగింది. ధాన్యం గింజలు మొత్తం రాలిపోయాయి. మొత్తం రూ. 60వేలు వరకు పెట్టుబడి పెట్టాను. పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.

– నిమ్మల వెంకటయ్య, రైతు కూరెళ్ల

కాంటా వేయడం లేదు


గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో సుమారు 60 ధాన్యం రాశుల వరకు ఉన్నాయి. కేంద్రానికి ధాన్యం తెచ్చి ఐదు రోజులవుతుంది. ఇంత వరకు కాంటా పెడుతలేరు. ఇటీవల కురిసిన వానకు ధాన్యం కొట్టుకుపోయింది. అధికారులు స్పందించి కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నాం.

– కాలె మల్లేశం, పల్లెపహాడ్

జాప్యం లేకుండా చూస్తాం


అన్ని గ్రామాల్లో కాంటా వేయడానికి చర్యలు తీసుకుంటాం. మ్యాచర్ వచ్చే విధంగా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకు రావాలి. కొనుగోలులో జాప్యం లేకుండా చూస్తాం. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు. ఇంకా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తాం.

– వి. లావణ్య, తహసీల్దార్

ట్రంప్ వ్యవహారశైలిపై పీఎం మోదీ మౌనం


మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

రామన్నపేట : ప్రపంచ ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహారంపై ప్రధానమంత్రి మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రశ్నించారు. మంగళవారం రామన్నపేటలో జరిగిన సీపీఎం జిల్లా కమి టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్‌పై సుంకాలు విధిస్తూ ధరలను పెంచి సామాన్యుల నడ్డివిరుస్తుంటే కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. వక్ఫ్‌చట్టంను తీసుకువచ్చి ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు. జెల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జెల్లెల పెంటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాసాచారి, ఎండీ పాషా, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, అవ్వారు రామేశ్వరి, బొడ్డుపల్లి వెంకటేశం, మాయ క్రిష్ణ, సిర్పంగి స్వామి, బోలగోని జయరాములు, బొల్లు యాదగిరి, గంగదేవి సైదులు, కోట రామచంద్రారెడ్డి, రాజయ్య, కరుణాకర్, రాములమ్మ, నర్సింహ, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, గణపతిరెడ్డి, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండల కార్యదర్శి గంగదేవి విజ్ఞు అన్నారు. మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువులు, దేవాలయాలను సందర్శించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధి పల్లెకాడి బస్వయ్య, గావ్‌ఛలో, ఘర్‌ఛలో ప్రొగ్రామ్ మండల కన్వీనర్ నోముల గణేశ్, బూత్ అధ్యక్షుడు మక్తాల వెంకటస్వామి, మేకల రవీందర్‌రెడ్డి, జంగయ్య, లంబోధర్, సుభాష్, బాలగణేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

రామన్నపేట : గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించిన కక్కిరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఉపేందర్‌జీ, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, కృష్ణ, వేముల సైదులు పాల్గొన్నారు.

నేవూరి పిచ్చమ్మకు నివాళి

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందింది. ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి మంగళవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేక్, అబ్దుల్‌గఫార్‌ఖాన్, యాదగిరి ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం


చౌటుప్పల్ : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్టేషన్ ఫైర్ అధికారి శివాజీ

చౌటుప్పల్ : అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ అధికారి శివాజీ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంబవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది నరేష్, అనిల్‌కుమార్, ప్రసాద్, రాజేష్, భాగ్యానాయక్ పాల్గొన్నారు.

మోత్కూరు: అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని మోత్కూరు అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ భీముడు అన్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌లో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది రామచంద్రయ్య, జితేందర్, సాయిరామ్, సిద్దిక్, ప్రభు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి


ఆలేరురూరల్ : గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ స్వరాజ్యం

ఆలేరురూరల్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ స్వరాజ్యం అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రలోని అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. పోషక విలువలు, అదనపు ఆహారం, విశిష్టత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఉమారాణి, పోషణ అభియాన్ డీపీఏ స్వప్న, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జ్యోత్స్న మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆకు కూరలు, కూయగారలు, పప్పులు, పాలు, పెరుగు, పండ్లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్‌భేగం, అంగన్‌వాడీ టీచర్ యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటం


మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

మోటకొండూర్: కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతామని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారుఅంతకు ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్, చెక్క వెంకటేష్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి

ఆత్మకూరు(ఎం): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, కుసుమని హరిశ్చంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ల మత్స్యగిరి, నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, గుర్రం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో పల్లెదారులు


కూరెళ్ల - రహీంఖాన్‌పేట రోడ్డు వెంట ఏపుగా పెరిగిన వేపచెట్లు

ఆత్మకూరు(ఎం) : పల్లెలను హరిత గ్రామాలుగా మార్చేందుకు గత ప్రభుత్వం చేపట్టిన హరితహారం మొదటి విడుతలో కూరెళ్ల - రహీంఖాన్‌పేట బీటీ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు నేడు ఏపుగా పెరిగి పచ్చదనం పంచుతున్నాయి. మండు వేసవిలోనూ రోడ్డు వెంట వెళ్లే ప్రజలు, వాహనదారులకు నీడనిస్తూ ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. ఈ రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు చెట్ల కింద కాసేపు సేద దీరి వెళ్తున్నారు. రోడ్డు వెంట వెళ్తున్నప్పుడు చెట్లు స్వాగతం పలుకుతున్నట్లు ఉందని ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మహనీయుల ఆశయసాధనకు కృషి చేయాలి

రామన్నపేట : మహనీయుల ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో మెరా(మునిపంపుల ఎంప్లాయిస్ అండ్ రిటైరీస్ అసోషియేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జ్యోతీరావుపూలే విగ్రహాలను సోమవారం రాత్రి వారు ఆవిష్కరించి మాట్లాడారు. మెరా అధ్యక్షుడు గంటెపాక నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి ఉయ్యాల భిక్షమయ్య, మాజీసర్పంచ్‌లు ఉయ్యాల లక్ష్మీనర్సు, మామిండ్ల శేషాద్రి, కట్ట యాదయ్య, మాజీ ఎంపీటీసీలు మేకల కృష్ణయ్య, కన్నెకంటి వెంకటేశ్వర్లు, గాదె పారిజాత, రిటైర్డ్ ఏఎస్పీ మిర్యాల ప్రభాకర్, పెద్ది సుధాకర్, రచ్చ ఎల్లయ్య, రచ్చ మహేష్, లెల్లెల బాలచందర్, పబ్బు అంజయ్య, ముజాహిద్ అలీఖాన్, పిల్లి సురేష్, గాదె రవి, గంటెపాక చిన్న నర్సింహ, జోగుల వెంకట్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి బి. పూజ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలను పరిశీలించారు. రైతులు నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందజేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈఓ మనీష తదితరులు ఉన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు


ఆలేరురూరల్ : మంతపురిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మల్లేషం


చౌటుప్పల్ రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ఆలేరురూరల్ : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ మొగలుగాని మల్లేషం అన్నారు. మంగళవారం మండలంలోని మంతపురి, శారాజీపేట, పటేల్‌గూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరక్టర్లు కూళ్ల సిద్దులు, బీసు కృష్ణంరాజు, బిక్షపతి, పేరపు స్వామి, శ్రీరాములు, కుండె సంపత్, సతీష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీఈఓ వెంకట్‌రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. జైకేసారం గ్రామంలో నాబార్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్,సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య,వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మాదగోని శేఖర్, మాజీ ఎంపీటీసీ మందుల శ్రీశైలం పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చాడ, ముత్తిరెడ్డిగూడెం, నాంచారిపేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆత్మకూర్ (ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గంధమల్ల జహంగీర్, డీటీ జయలక్ష్మీ, ఆర్ఐ రామారావు, ఏఈఓ వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి


చౌటుప్పల్ : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

చౌటుప్పల్ : ప్రభుత్వం ఇటీవల నూతనంగా అమలు చేసిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ డాక్యుమెంట్ రైటర్లు మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్లాట్ బుకింగ్ విధానంపై పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు సూరోజు సత్యనారాయణ, సర్ధ శేఖర్, సూరోజు ప్రవీణ్, మల్లేష్, ఊదరి ప్రశాంత్, సుక్క అర్జున్, ఎడ్ల లింగస్వామి, లింగస్వామి, శ్రీనివాస్, సందీప్‌కుమార్,మామిడి శివ, విష్ణు, నవదీప్, నరేష్ పాల్గొన్నారు.

స్లాట్ బుకింగ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

యాదగిరిగుట్ట: సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట మంగళవారం డాక్యుమెంట్ రైటర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జన్‌పాల్, ఉపాధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణగౌడ్ , ఎంఏ ఖాదర్, షరీఫ్, పోశెట్టి, శ్రీధర్, ప్రవీణ్, జంగయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీరామోజు శ్రీనివాస్, రాజు, వసీం, గణేష్ కుమార్, శివ, రవి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వలిగొండ : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్మికుల యూనియన్ మండల సమావేశం నిర్వహించి ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ కేదారీశ్వర్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండే నర్సింహ, ఎడవెల్లి ఎల్లమయ్య, రాములు మధు, రాజు, లింగస్వామి, మూర్తి, సాయిలు, శీను, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


యాదగిరిగుట్ట రూరల్ : పెద్దకందుకూరులో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


గుండాల : మాసాన్‌పల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


రాజాపేట : విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని.. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓ చందా రమేష్ అన్నా రు. మంగళవారం మండలంలోని జాల గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గౌటె బాలరాజు, దాసరి గణేష్, విజయలక్ష్మి, సరిత పలువురు ఉపాధ్యా యు లు తదతరులు పాల్గొన్నారు.

పెద్దకందుకూరులో బడిబాట

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో క ల్పిస్తున్న వసతులను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఏ. మురళీకృష్ణ, ఐలి హరిశంకర్, సుందర్ రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాసాన్‌పల్లిలో..

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో మంగళవారం సీతారాంపురం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు గిరివర్ధన్, వెంకట్‌రాంరెడ్డి, సుధారాణి, వెంకటేష్, భానుప్రకాష్, సాయి ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కేమిడి అనితరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995–96 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాదయాత్ర ప్రారంభం


పాదయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం: వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన శివరాత్రి విద్యాసాగర్ యాదగిరిగుట్ట వరకు చేపట్టిన పాదయాత్రను మంగళవారం పలువురు నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బహిరంగ సభకు కార్యకర్తలు, ప్రజలు తరలిరావలని కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ గడ్డం మురళీధర్‌రెడ్డి, చిత్రసేనారెడ్డి, శ్రీను, శ్రీరామ్, రమేష్, మహేష్, పర్వన్, శ్రీకాంత్, తరుణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.